క్లుప్తంగా

అగ్రి ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న వ్యవసాయ సలహామండలి చైర్మన్

సూళ్లూరుపేట రూరల్: ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెట్ అగ్రి ల్యాబ్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం. దేవేంద్రరెడ్డి తెలిపారు. వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అగ్రి ల్యాబ్‌లో మట్టి, ఎరువులు, పురుగు మందులను ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చన్నారు. ఏడీఏ అనిత, ఏఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలంగి సేవ



బంగారమ్మ పూజలు చేస్తున్న మత్స్యకారులు

చిల్లకూరు: మండలంలోని వరగలి మత్స్యకార కాలనీలో ఉన్న బంగామ్మకు శుక్రవారం పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న బంగారమ్మ తిరునాళ్లలో భాగంగా అమ్మవారికి ఈ సేవ జరిపారు. ఉదయం అమ్మవారికి మత్స్యకార మహిళలు సామూహిక పొంగళ్లు పెట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో తమ్మినపట్నం కోదండరామస్వామి ఆలయ ట్రస్టు మాజీ చైర్మన్ వై చరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఏకాంతసేవ



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామివారికి ఏకాంత సేవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలతో ఆడి కృత్తిక వేడుకలు ముగిశాయి. స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేసి పూజలు జరిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయ గౌరవాధ్యక్షుడు రవికుమార్ శర్మ, అధ్యక్షులు గణేష్ శర్మ, ఉభయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రణాళికపై అవగాహన

పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు, శిరసనంబేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో భవిష్యత్ ప్రణాళికపై అవగాహన కల్పించారు. తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై అవగాహన కల్పిస్తున్నట్లు ట్రస్ట్ సీఈఓ సీతారామయ్య పేర్కొన్నారు. నిర్వాహకులు కృష్ణ పాల్గొన్నారు.

పరిహారం పెంచండి

చిల్లకూరు: సాగరమాల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం పెంచాలని చింతవరం మాజీ సర్పంచ్ బీ విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన బాధితులతో కలసి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులుకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. సర్వేయర్ రాంకుమార్, ఆర్ఐ రమ్యస్వాతి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

గూడూరురూరల్ : అనంతపురంలో ఈనెల 21వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలతో చేతి వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, మండల కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమలుల్లా, నెల్లూరు జిల్లా చేతి వృత్తిదారుల సంఘం కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.

కండలేరులో 19.670 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 19.670 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 1,550 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 50, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిస్‌కు120 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెంతకే సేవలు.. తప్పిన తిప్పలు



■ ముచ్చకాయల రమణమ్మది చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామం. గతంలో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా రాలేదు. దీంతో ఆమె సచివాలయంలో సంప్రదించగా ఆమె కుమారుడు హేమంత్ పేరుతో కారు ఉన్నట్లు చూపింది. అయితే అప్పటికే ఆ కారును విక్రయించి ఉండడంతో పంచాయతీ కార్యదర్శి రాజా చొరవ తీసుకుని లాగిన్‌లో కారు నుడిలేట్ చేసి, నెలలోపు పింఛన్ మంజూరు చేయించారు. దీంతో ఆమె సంతోషం వ్యక్తం చేస్తోంది.

■ చిల్లకూరు మండలంలోని పిడతలపూడి గ్రామానికి చెందిన బండి గురవమ్మ కూలీ. గత ప్రభుత్వ హయంలో ఈమె రేషన్‌కార్డు బ్లాక్‌లిస్టులో పడిపోయింది. దీంతో మూడేళ్ల బియ్యం కూడా లేకుండా కార్యాలయాల చుట్టూ తిరిగి వేసారిపోయింది. సచివాలయ కార్యదర్శి క్రాంతి, వీఆర్వో శ్రీనివాసుల చొరవతో కొత్త రేషన కార్డును నెలలోగా అందించి బియ్యం, సరుకులు అందుకునేలా చర్యలు చేపట్టారు. ఆమె ఆనందం వ్యక్తం చేస్తోంది.





చిల్లకూరు మండలం బల్లవోలు సచివాలయం

మండలం	:	చిల్లకూరు
సచివాలయాలు	:	19
సచివాలయ ఉద్యోగులు	:	133 మంది
వలంటీర్లు	:	305 మంది
ఇప్పటి వరకు అందించిన సేవలు	:	69,972

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు నడుం బిగించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ నూతన ఒరవడి సృష్టిస్తోంది. ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకు చేర్చడంలో సచివాలయ వ్యవస్థ ప్రధాన భూమిక వహిస్తోంది. ఇందులో వలంటీర్ల తమవంతు క్రియాశీలక పాత్ర పోషించి సచివాలయ వ్యవస్థ సేవలను ప్రజలకు త్వరితగతిన అందిస్తున్నారు. గత టీడీపీ పాలనలో లాగా రోజులు, వారాలు, నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే అగత్యం తప్పిందని ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

- గ్రామీణులకు అందుబాటులో సచివాలయాలు
- వలంటీర్లతో గడప వద్దకే ప్రభుత్వ సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

చిల్లకూరు: మండలంలో 19 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 133 మంది సచివాలయ ఉద్యోగులు, 305 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. పల్లె ప్రజలకు సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ సేవలు వారి ముంగిటకే వెళ్లేలా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సేవలను విస్తృతం చేసింది. దీంతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. సచివాలయం ద్వారా మొత్తం 536 సేవలను ప్రభుత్వం అందిస్తోంది.

సేవలు సులభతరం

సచివాలయాల్లో ప్రధానంగా ఇంటి పట్టా, రేషన్ కార్డు, మ్యుటేషన్, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, పోలీసు వెరిఫికేషన్, నో ఎర్నింగ్ సర్టిఫికెట్, వన్-బీ, అడంగల్, పింఛన్ దరఖాస్తు, సదరమ్, ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, కరెంటు తదితర సేవలు ఎక్కువగా అందుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవాళ్లు. అది కూడా రెండేళ్లకోసారి కార్డులు ఇచ్చేవారు. ఈ కార్డులకు కూడా పల్స్ సర్వేకు ముడి పెట్టి అప్పట్లో కోతలు పెట్టేవారు. ప్రస్తుత ప్రభుత్వం ఒక్కరోజులోనే వందలాది మందికి కార్డులు ఇస్తోంది. అర్హత ఉంటే నిర్ణీత సమయంలో వలంటీర్ల ద్వారా కార్డులను ప్రభుత్వం లబ్ధిదారుడి ఇంటికి చేరుస్తోంది. గతంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రానికి కూడా మండల కేంద్రానికి వెళ్లేవారు. వీఆర్వో, ఆర్ఐ, తహసీల్దార్ సంతకాల కోసం ప్రదక్షిణలు చేసేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ కష్టాలకు చెక్ పెట్టింది. దీంతో కార్యాలయాల్లో ప్రజలకు క్యూ కట్టాల్సిన అవసరం తప్పింది.

వారంలో గుర్తింపు కార్డు వచ్చింది

నేను గతంలో పలుసార్లు కౌలురైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా. రెవెన్యూ అధికారులు భూమి యజమాని అంగీకారం లేదని తిప్పి పంపేశారు. ప్రస్తుతం సచివాలయం ద్వారా కౌలురైతు గుర్తింపు కార్డుకు ప్రయత్నించగా వారంలోనే కార్డు మంజూరైంది.



-కొట్టు రవి

సేవలు మరింత విస్తృతం చేస్తాం

సచివాలయాల ద్వారా అందించే సేవలను మరింత విస్తృతం చేస్తాం. త్వరితగతిన అందించేలా చర్యలు చేపడతాం. ప్రస్తుతం జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నాం. అలాగే పలు సచివాలయ పరిధిలో ఇటీవల ఆధార్ కార్డు క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఆధార్ అందించేలా చూస్తున్నాం. -నిర్మలాదేవి, ఎంపీడీఓ, చిల్లకూరు



విపత్కర పరిస్థితుల్లో నేనున్నానంటూ..

వలంటీర్లకు వందనం

గూడూరురూరల్: కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఒకరికి ఒకరు దూరంగా బతుకుతున్న సమయంలో కుటుంబంలో సభ్యురాలిగా స్థానిక వలంటీర్ ఆదుకున్నారు. పనులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో గూడూరురూరల్ మండలంలోని కందలి సచివాలయ పరిధిలో ఉన్న చెమిర్తి గ్రామానికి చెందిన పిట్ల చాందిని అనే వలంటీర్ తనకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనంతోనే ఆమె పరిధిలో ఉన్న 50 కుటుంబాల వారికి రెండు పర్యాయాలు కూరగాయాలు అందించింది. అలాగే కందలి గ్రామంలో ఉన్న 50 కుటుంబాల గిరిజనులకు సహకారం అందించి ఆదుకుంది. వలంటీర్ అంటే సేవ చేసే ఉద్యోగంగా భావిస్తోంది.



కరోనా సమయంలో కూరగాయలు అందిస్తున్న వలంటీర్ చాందిని

ఆమె సేవలు మరువలేం

కరోనాసమయంలో లాక్‌డౌన్‌తో ఏ పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో మా వలంటీర్ పిట్ల చాందిని వచ్చి నెల నెల పింఛన్ అందించి ఆదుకుంది. అలాగే వంటకు అవసరమైన కూరగాయలు, నిత్యావసరాలు అందించింది. ఈ సమయంలో ఏ అవసరం ఉన్నా తనకు ఫోన్ చేయాలని చెప్పింది. కరోనా సమయంలో వలంటీర్ అందించిన సేవలు మరువలేనివి.

-సంపూర్ణమ్మ, చెమిర్తి, గూడూరురూరల్



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

పెళ్లకూరు: కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు నేరుగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం ముమ్మారెడ్డిగుంట, పుల్లూరు, పసుపుకండ్రిగ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు రాంబాబు, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ పీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎస్ ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ ఎం. సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మధుసూదన్‌రెడ్డి, రఘునాయుడు, చెంగయ్య, లక్ష్మీనారాయణ, బాలు, కుమార్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఆరుగురి ఎంపిక



ఎస్ పోతులూరు



ఎస్ రామ్‌కుమార్



కె లిఖిత



ఎం గాయత్రి



ఎస్ చెంచుకుమార్



ఎస్‌కే భానుభేగం

వెంకటగిరి: పట్టణంలోని ఏపీ మోడల్‌స్కూల్‌లో చదివిన ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పల్ డి తులసిజ్యోతి తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరంలో ఏపీ మోడల్‌స్కూల్‌లో పదో తరగతి చదివిన ఎస్ పోతులూరు (580), కె రామ్‌కుమార్ (568), కె లికిత (562), ఎం గాయత్రి (561), ఎస్ చెంచుకుమార్ (561) ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీ, ఎస్‌కే భాను బేగం (560) ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించారని ప్రిన్స్‌పల్ పేర్కొన్నారు. విద్యార్థులను ఆ స్కూలు ప్రిన్స్‌పల్, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

ఉచిత విద్యుత్‌పై అపోహలొద్దు

నాయుడుపేటటౌన్: వ్యవసాయ రంగానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై ఎటువంటి అపోహలు పెంచుకోవద్దని, వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్ల పెట్టడంతో ఎటువంటి ఇబ్బంది ఉండదన్న విషయాన్ని ప్రతి రైతుకూ అవగాహన కల్పించాలని ఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కే సంతోషరావు సూచించారు. పట్టణ సమీపంలోని హైవేక్రాస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నాయుడుపేట డివిజన్ పరిధిలోని విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషరావు మాట్లాడుతూ డిడిజన్ స్థాయిలో విద్యుత్ సమస్యలను తెలుసుకుని పరిష్కారించేందుకు అధికారులతో సమీక్ష జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సరఫరానే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పని చేయాలని, వినియోగదారుడికి సంతృప్తికర సేవలు అందిస్తేనే సంస్థ మనుగడ సాధ్యమన్నారు. రైతులు కొత్తగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న 30 రోజులు లోపు మంజూరు చేయాలని, జాప్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు వ్యవసాయానికి పగటి పూట మాత్రమే 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలన్నారు. డివిజన్ పరిధిలో విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని వాటి వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యుత్ సమస్యలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, వాలిపోయిన విద్యుత్ స్తంభాలు తదితర వాటిపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి మరమ్మతు చేయాలన్నారు. విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అంతరాయం సమస్యలపై 1912 లేదా 1800 425 155333 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను పరిష్కారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కే గురువయ్య, కేఆర్ఎస్ ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ ఎస్ఈ బీ వెంకటసుబ్బయ్య, ఈఈలు ప్రసన్న కుమార్, శ్రీధర్, రాఘవేంద్ర, మధు, బెనర్జి, సీనియర్ అకౌంట్ అధికారి మురళీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీడీసీఎల్ ఎండీ సంతోషరావు

దరఖాస్తుల ఆహ్వానం

గూడూరురూరల్ : పట్టణంలోని ఐటీఐ కళాశాలలో 2023-24 సంవత్సరంలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి రెండో విడత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ జి.శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. http://iti.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు ఒకటో తేదీన గూడూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఒరిజనల్ సర్టిఫికెట్లతో వచ్చి వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. అలాగే ఆగస్టు 3, 4 తేదీల్లో జరిగే కౌన్సెలింగ్‌కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

రాపూరులో నేడు జగనన్న సురక్ష

రాపూరు: మండలంలోని రాపూరు, పంగిలి గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు.లబ్ధిదారులకు అసరమైన 11 రకాల సేవలను ఈ కార్యక్రమం ద్వారా ఉచితం అందజేస్తామన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుసకోవాలని కోరారు.

సాగులో మెలకువలు పాటించాలి

వెంకటగిరిరూరల్: వరి, వేరుశనగ పంటల సాగులో రైతులు తప్పనిసరిగా మెలకువలు పాటించాలని ఏడీఏ నాగార్జునసాగర్ సూచించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం రైతులతో మండల స్థాయి సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. అధికారుల సూచనల మేరకు ఎరువుల వినియోగించాలని తెలిపారు. రాగి, జొన్నలు, సజ్జ పంటలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుజాత, వీఏఎస్ డాక్టర్ కిషోర్, హెచ్ఓ ఆనంద్, ఏఈఓ రామ్మోహన్, వ్యవసాయ సలహామండలి సభ్యులు తదితరుల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ నాగార్జునసాగర్

సురక్షతో అర్హులందరికీ న్యాయం

నాయుడుపేటటౌన్: సాంకేతిక కారణలతో సంక్షేమ పథకాలు అందని అర్హులకు న్యాయం చేయడానికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేశారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట, ఎల్ఏ సాగరం సచివాలయాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కే రాజారెడ్డి, బీ మల్లికార్జునరెడ్డి, కే జయరామయ్య, ఎం మహేష్, ఎం నీరజ, కే సుమ, ఎస్‌డీ అఫ్రీన్, సునీల్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం

వాకాడు: పార్టీలకలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పాలనలో సమూల మార్పులు తీసుకొచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని నిడిగుర్తి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కె దామోదర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు డి అజిత్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధురెడ్డి, సర్పంచి నాగరాజు, పి కోటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

కోట: జగనన్న సురక్షతో ప్రజాసమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు. మండలంలోని వెంకన్నపాళెం,గూడలిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మొబీన్‌బాషా, వీ శ్రీనివాసులు, పెరుమాళ్‌రెడ్డి, ఆనంద కృష్ణమూర్తి, ఎంశ్రీనివాసులు, ఎంపీపీ డీఅంజమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, సర్పంచ్ ఆదెమ్మ, ఉపసర్పంచ్ పీ విజయసారథిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కర్రబల్లవోలులో నేడు సురక్ష

ఓజిలి: మండలంలోని కర్రబల్లవోలు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ యల్లా సురేష్‌రెడ్డి తెలిపారు. అర్హులైన పేదవారికి ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ లబ్ధి

సూళ్లూరుపేట రూరల్: అర్హులందరికీ జగనన్న సురక్షతో లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కేసీఎన్ గుంటలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జె. దేవసేనమ్మ, బి. చెంగయ్య, పి. ప్రసాద్, నాయకుడు జే వేణు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సేవలు

దక్కిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా ప్రజల ఇంటి వద్దనే అందించడం గొప్ప కార్యక్రమమని జెడ్పీటీసీ సభ్యురాలు కే రాజేశ్వరి తెలిపారు. మండలంలోని మాధవయ్యపాళెం, తీర్థంపాడు గ్రామాల్లో సర్పంచ్‌లు పెట్లూరు జగన్ మోహన్‌రెడ్డి, మాదిరెడ్డి మాధవరెడ్డిల అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ జీ రాజశేఖర్, జేసీఎస్ మండల కన్వీనర్ సీ శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.



నాయుడుపేటటౌన్: సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య



దక్కిలి: మాధవయ్యపాళెంలో సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. పునాదులకే పరిమితం

దొరవారిసత్రం: సచివాలయం కేంద్రమైన ఏకొల్లు గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్ భవనాల నిర్మాణం పనులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మూడేళ్లగా పునాదులకే పరిమితం అయ్యాయి. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయలేదని, ఈ కారణంగానే భవనాల నిర్మాణం సాగలేదని సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. భవనాల నిర్మాణం పనులు అర్ధాంతరంగా ఆగిపోయి, మూడేళ్ల కావడంతో పిల్లర్లకు వాడిన కమ్మిలు వర్షానికి తడిసి ఎండకు ఎండి తుప్పుపట్టిపోతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. దానికి తోడు పిల్లర్ల కోసం తీసి గోతులను కాంట్రాక్టర్ సక్రమంగా పూర్తిగా పూడ్చకనే వదిలేయడంతో వర్ష కాలంలో పిల్లలు ఆడుకుంటూ ఆ గోతుల్లో పడే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మాత్రం పిల్లర్లకు వాడిన కమ్మి ఎందుకుపనికి రాకుండాపోతుందని వారు చెబుతున్నారు.



తుప్పు పడుతున్న పిల్లర్లు

కట్టాకు నేతల పరామర్శ

నాయుడుపేటటౌన్: వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డిని శుక్రవారం పలువురు ఆ పార్టీ నేతలు పరామర్శించారు. ఇటీవల రమణారెడ్డి కారు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో నాయుడుపేటలోని రమణారెడ్డి నివాసానికి ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడి, లింగారెడ్డి సురేష్ రెడ్డి, కే రఘునాయుడు పరామర్శించారు.



రమణారెడ్డిని పరామర్శిస్తున్న నేతలు

ఘనంగా ఆషాఢ శుక్రవార పూజలు

గూడూరురూరల్ : ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా గూడూరులోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా గూడూరులోని నారాణమ్మ పేరంటాలు దేవస్థానంలో పలు రకాల పుష్పాలు, కూరగాయలతో అమ్మవారికి శాఖాంబరి అలంకారం నిర్వహించారు. అలాగే హైస్కూల్ రోడ్డులోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో కూడా శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.